
# రిగ్రెట్స్

— జి. నిర్మలారాణి

మనసంతా తేలిగ్గా, కొండంత బరువు తీరిపోయినట్టు ఎంతో రిలీఫ్‌గా వుంది. నిజం చెప్పాలంటే ఈమధ్యకాలంలో నన్నింతగా సంతోషపెట్టిన వార్త ఇంకొకటి లేదంటే అతిశయోక్తి కాదు. గుండెనిండుగా గాలి పీల్చుకున్నాను.



అంతలోనే ఆనందు, ఇంకా నలుగురైదుగురు మిత్రులు నన్ను చుట్టుకున్నారు.

రావడం రావడమే నన్ను గట్టిగా కౌగలించుకున్నాడు ఆనందు. "సారీరా, ఎక్స్‌ట్రీమ్లీ సారి" వాడి గొంతు వణికింది. వాడి కళ్ళు వర్షించడానికి సిద్ధంగా వున్నాయి. ఆనందూ, నేను ఒక ఊరివాళ్ళం. నాన్న టీచరు కావడంవల్ల చాలా సమయం మా ఇంట్లోనే గడిపేవాడు ట్యూషన్ అనీ, అదనీ, ఇదని. ఇప్పుడు ఇద్దరం మా ఊర్లోనే ఒకే కాలేజీలో లెక్చరర్లుగా పనిచేస్తున్నాం. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ తిరగడమేగానీ బాధపడడం అన్నది తెలియదు వాడికి. అటువంటివాడు

"ఇలాంటి సమయంలోనే ధైర్యం తెచ్చుకోవాలి సార్" వాడిపోయిన ముఖాలతో, సీరియస్‌గా భుజం తడుతున్నారు కాస్తో కూస్తో పరిచయం వున్నవాళ్ళు.

"నే వెళ్ళి చీఫ్ దగ్గర పర్మిషన్ తీసుకువస్తా. నువ్ రెడీకా" పరుగు తీశాడు ఆనందు.

మాటలు మర్చిపోయినట్టుగా గదిలో చిందర వందరగా వున్న నా వస్తువుల్ని బాగ్‌లో సర్దుతున్నారు మిగతా ఇద్దరు ముగ్గురు మిత్రులూ. వీళ్ళ ధోరణీ, ఈ నిశ్శబ్దమూ చూస్తుంటే జరగరానిదేదో జరిగిందనే అనుమానం కలిగింది. అప్రయత్నంగా నా కుడిచెయి గుండెను తడిమింది. జేబులో నుండి కాగితం ముక్కను బయటకు లాగాను.

"ఫాదర్ ఎక్స్‌పైర్డ్. స్టార్ట్ ఇమ్మీడియెట్లీ"

టెలిగ్రాంలోని అక్షరాలు ఒకొక్కటే నా మనసుమీద ముద్రపడుతున్నాయి. నా గుండెచప్పుడు మళ్ళీ, మళ్ళీ ఆ అక్షరాల్ని పలుకుతున్నట్టుగా వుంది. క్రమక్రమంగా నిజాన్ని జీర్ణించుకోసాగింది మనసు. అంతవరకు వున్న ప్రశాంతత లాంటిదేదో మంచులాగ చెదరిపోయింది. ఏదో తెలియని అలజడి – గందరగోళం – ఆ తర్వాత నాన్నకోసం మొట్టమొదటిసారిగా ఆక్రోశం మొదలయింది. టెలిగ్రాం చదివిన వెంటనే నాకు కలిగిన 'పిశాచం' లాంటి ఆనందానికి సిగ్గుతో నన్ను నేను తిట్టుకున్నాను, శపించుకున్నాను. నాకంటే నీచుడు త్రాష్టుడు, ఇంకొకడు లేడని గట్టిగా చెంపలు వాయించుకున్నాను. పాలుతాగిన రొమ్మునే గుద్దడం అంటే ఇదేకదా అని విలపించాను. నాకు ఊహ తెలియకముందే అమ్మ పోయింది. అప్పటినుండీ నాన్నే నా సర్వస్వం. లక్ష్మి నా జీవితంలోకి అడుగుపెట్టకముందు వరకు నా భోజనం, పడక కూడా నాన్నతోనే. అటువంటి నాన్న లేడంటే ... ... పదునైన ఆయుధంతో గుండెను ఛేదిస్తున్నట్టుగా వుంది. నాకు తెలియకుండానే నా చెంపలమీద నీరు ప్రవహించడం మొదలయింది.

"ఛ ఛ, ఏమిట్రా ఇదీ? లే లే బస్‌కి టైం అయింది" కళ్ళు తుడిచి, బాగ్ అందుకున్నాడు ఆనందు. వాడిని చూడగానే నన్ను నేను నిగ్రహించుకోవడం సాధ్యంకాలేదు.

"అందరమూ ఎప్పుడో ఒకప్పుడు పోవాల్సినవాళ్ళమే ..." నా దుఃఖం చూసి వాళ్ళ గొంతులు పూడిపోయాయి. మౌనంగా భుజంతట్టి లేచారు మిత్రులు.

కలలో నడుస్తున్నట్టుగా స్పాట్‌వాల్యుయేషన్ సెంటర్ నుంచి బయటపడ్డాను.

* * *

గుండె ఆగినంతపనయింది గదిలోపలి దృశ్యానికి.

ఆఫీసుకని బయలుదేరిన లక్ష్మి, కాలేజీకి రెడీ అయిన నేనూ అవాక్కయి ఆగిపోయాం.

మలమూత్రాలలో మునిగివుందో మానవాకారం మంచంమీద. ఆ ఆకారం ఎవరిదో కాదు. ఐదు సంవత్సరాల క్రితం పక్షవాతంతో కాలూ చెయ్యితో పాటు నోరు కూడా పడిపోయి మంచాన్ని ఆశ్రయించిన నాన్నది. మనిషి వున్నాడన్నమాటేగాని మన లోకంలో వుండడు. భోజనం మొదలు అన్నీ లక్ష్మి చూడవలసిందే. దుప్పట్లు,

గలీబులు అన్నీ ఖరాబుచేసి ప్రస్తుతం గోడకు వామాలు పెట్టే ప్రయత్నంలో వున్నాడు నాన్న.

గదిలోని దుర్గంధానికి డోకురాబోయింది.

"ఇప్పడెట్లా" కళ్ళనీళ్ళొక్కటే తక్కువయింది లక్ష్మికి.

"ఎట్లా ఏముంది? అంతా మన ఖర్మ. ఈ ముసిలాయన పీడ మనకు చుట్టుకుంది. పర్మిషన్ రాసివ్వు ఆఫీసులో పడేసివస్తా" చేతిలోని పైలు కుర్చీలోకి గిరాటేశాను. కనబడ్డ వస్తువులన్నీ విరగగొట్టాలన్నంత కోపంగా వుంది.

"రోజూ పర్మిషన్లేనా అని ఆఫీసరు గొడవపెడుతున్నాడు. నేనీ ఉద్యోగం చెయ్యలేను బాబూ" లక్ష్మి గొణుగుతోంది.

"ఏదో ఒకటి ఏడువు ముందు, సతాయించకుండా. పనికిమాలిన బ్రతుకయిపోయింది. ఈ ముసిలాడు చావనూ చావడు, నన్ను బ్రతకనూ బ్రతకనివ్వడు" గట్టిగా అరిచాను.

లక్ష్మి లీవులెటర్ నా చేతిలో పెట్టింది. లక్ష్మి లీవు పెడుతోందని తెలిసి, నాన్నను చూసుకోడానికని పెట్టిన పిల్ల నెమ్మదిగా జారుకుంది.

"ఇంక మనవల్ల కాదు, మా చిన్నన్న దగ్గర వదిలేసివస్తా" అన్నాను.

"వాళ్ళకసలే చిన్నపిల్లలు. ఆ రొంపిలో ఆయన ఎట్లా వుంటాడు. అసలే నోరులేనిమనిషి! వద్దులెండి" అంది.

లక్ష్మి ఎప్పడూ అంతే. తను మంచిదాన్ని అనిపించుకోవాలని తాపత్రయం. మొన్నటికి మొన్న నెలతప్పిందని తెలిసిన రోజున "ఇప్పడు పిల్లలయితే ఎట్లాగండీ? మామగారు ఏమైపోతారు?" అంటూ ఎంతచెప్పినా వినకుండా అబార్షన్ చేయించుకుంది.

మంచితనానికీ ఒక హద్దు వుండాలికదా.

పెళ్ళయిన మరుక్షణమే "నాన్న నిన్ను విడిచి వుండలేడురా" అంటూ తెలివిగా నాన్న బాధ్యతను నాకు అంటగట్టారు ఇద్దరన్నలూ. అంతే, పెళ్ళై రెండు సంవత్సరాలవుతున్నా ఒక అచ్చటా లేదు, ముచ్చటా లేదు. నాతోపాటుగా పెళ్ళైన మిత్రులంతా హనీమూన్లని, పిక్నిక్కులని తిరుగుతుంటే తను – ఇదిగో ఇట్లా. ఛీ ఛీ ఈయన మంచంకి పడి అందరితో చేయించుకుంటూ బ్రతకకపోతేనేం? ఇంక తనకెప్పడు విముక్తి. ఈ ముసిలాడు ఎప్పడు చస్తాడో, ఎప్పడు చస్తాడో ...!

ఒక్క కుదుపుతో బస్ ఆగింది. ఉలిక్కిపడి గతం నుండి తేరుకున్నాను.

ఇల్లు ఎట్లా వచ్చి చేరానో "బాబాయ్ వచ్చాడు, బాబాయ్ వచ్చాడు" అంటూ పిల్లలు చుట్టేశారు. అందర్నీ విడిపించుకుని అడుగు వెయ్యబోతుంటే ఎదురుగా అన్నలు, వదినలు, లక్ష్మి – వాళ్ళందరికీ వెనుక వీల్ చెయిర్‌లో నాన్న!?!

"నాన్న అందర్నీ భయపెట్టేశాడురా. చచ్చి బ్రతికాడనుకో" పెద్దన్న.

"డాక్టర్ పెదవి విరిచేస్తే అయిపోయిందని నీకు టెలిగ్రాం ఇచ్చాం. నిజంగా మనం అదృష్టవంతులం. నాన్నను దక్కించుకున్నాం" చిన్నన్న.

"లక్ష్మి రాత్రింబవళ్ళు చూసుకోబట్టిగాని లేకుంటే దక్కేవాడా?" వదిన సర్టిఫికెట్‌తో వికసించింది లక్ష్మి ముఖం.

అందరి ముఖాల్లోను సంతోషం. అందరూ తృప్తిగా, రిలీఫ్‌గా నవ్వుతున్నారు – లక్ష్మితో సహా.

నేనే కుర్చీలో కూలబడి భోరున ఏడ్చాను, ఏడుస్తూనే వున్నాను.

---

**★ బాధ ★**

"మీ ఆయనకున్న దురలవాటు ఏమిటి?"

"అమ్మాయిల వెంట పడ్డం!"

"మరి మీకు బాధగా లేదూ...?"

"బాధెందుకు...? కుక్కలు కార్ల వెంట పడినంత మాత్రాన వాటికి డ్రైవింగ్ చేయడం వస్తుందా ఏమిటీ...?"




---



**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: ____________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ____________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

____________________________
Maiden Name

CHILDREN/: ____________________________
DATE OF ____________________________
BIRTH ____________________________

ADDRESS: ____________________________
No. Street

____________________________
City State/Zip Code

PHONE: ____________________________
Home Office

OCCUPATION: ____________________________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

---

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

Change in Address:
Name:____________________________
Address:____________________________

City/State/Zip Code____________________